# విభిన్న ప్రతిభావంతుల సాధికారత

విభాగం గురించి..

2001 జనాభా లెక్కలు ప్రకారం మొత్తం దేశజనాభాలో 2.13 శాతం వున్న 2 కోట్ల 19 లక్షల మంది వున్న విభిన్న ప్రతిభావంతుల సాధికారతను కేంద్ర సామాజిక మరియు సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని విభిన్న ప్రతిభావంతుల విభాగం చూస్తోంది. విభిన్న ప్రతిభావంతులైన గ్రుడ్డి,వినికిడి, మూగ, మానసిక వికలాంగత్వం లకు చెందిన వారి సాధికారత భాధ్యతలు ఈ విభాగం పరిధిలోకి వస్తాయి.

విభిన్న ప్రతిభావంతుల జనాభా వివరములకు ఇక్కడ క్లిక్ చేయండి..

రాష్ట్రాల వారీగా..
విభిన్న ప్రతిభావంతుల వివరములు అంగ వికలత్వం వారీగా

2002 లో దేశంలో 58 వ సారి నిర్వహించిన జాతీయ నమూనా లెక్కల సేకరణ (ఎన్.ఎస్. ఎస్.) ప్రకారం బయటి అంతర్జాలం లో (వెబ్ సైట్) కొత్త పేజీని ప్రారంభించింది. దాని ప్రకారం 2002 లో208 లక్షల మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నట్టు తెలుస్తోంది. (నివేదిక సంఖ్య 485 క్ర.సంఖ్య 88) . విభిన్న ప్రతిభావంతులలో 75 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో ఉన్నట్టు ,49 శాతం నిరక్ష్యరాస్యలుగా ఉన్నట్టు, కేవలం 34 శాతం మందికి మాత్రమే ఏదోక ఉద్యోగంలో ఉన్నట్టు జాతీయ నమూనా సర్వే సంస్థ పేర్కొన్నది.

జాతీయ జనాభా లెక్కల సేకరణ మరియు జాతీయ నమూనా సేకరణలు రెండు విభిన్న తరహా నమూనా పద్ధతులను కలిగి ఉన్నాయి. జాతీయ జనాభా సేకరణ భారత దేశంలోని అందిరి పూర్తి వివరాలు సేకరిస్తుంది. అదే జాతీయ నమూనా సేకరణలో జాతీయ స్థాయిలో ఎంచుకోబడిన కొంత మందితోనే వివరాలు సేకరించడం జరుగుతుంది. ఈ రెండు మార్గాలలోనూ వికలాంగత్వం అనేది స్వయంగా తెలుపాల్సిన పక్రియ. వికలాంగత్వం గురించి , వాటి రకాల గురించి వివిధ నిర్వచనాలు ఉండడం వల్ల అవి వికలాంగత్వాన్ని అంచనా వేయడంలో తేడాలకు దారితీస్తోంది.
వచ్చే 2011 జనాభా లెక్కల సేకరణలో ఎవరు వికలాంగులో తేల్చేందుకు అంతర్జాతీయంగా సూచించిన వికలాంగత్వ వర్గీకరణను అనుసరించి సాంప్రదాయ పద్ధతుల నుండి కార్యశీలత కలిగిన పద్ధతులకు మారాలని ప్రతిపాదనలు ఉన్నాయి.

భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత, స్వేచ్ఛ, న్యాయం మరియు వ్యక్తిగత గౌరవం ప్రతి పౌరుడికి వుండాలని భారత రాజ్యాంగం హామీ ఇచ్చింది. అలాగే అంగ వికలత్వం కలిగిన వారిని కూడా

తప్పని సరిగా కలుపుకొని పోయే విధంగా సమాజం వుండాలని నిర్దేషించింది. రాజ్యాంగంలోని విభిన్న ప్రతిభావంతుల సాధికారత నేరుగా రాష్ట ప్రభుత్వ బాధ్యతగా (WORD 1) పేర్కొంది. అప్పటినుండి విభిన్న ప్రతిభావంతు సాధికారత రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతగా వుంటోంది.

రాజ్యాంగంలోని 253 ఆర్టికల్ లోని 13వ ప్రకరణకుచెందిన సమాన అవకాశాలు కల్పించి జాతి నిర్మాణంలో అంగ వికలత్వం కలిగిన వారూ పాల్గొనేటట్టు చేయడానికి ఉద్దేశించిన యూనియన్ లిస్ట్ (WORD 1) భారత ప్రభుత్వం చట్టబద్ధం చేసింది. దీని ప్రకారం అంగ వికలత్వంతో వున్న వ్యక్తుల (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు వారి పూర్తి భాగస్వామి) చట్టం 1995 ప్రవేశ పెట్టింది. జమ్ము, కాశ్మీర్ మినహా భారతదేశమంతా ఈ చట్టం తీసుకురావడం జరిగింది. అనంతరం జమ్ము, కాశ్మీర్ రాష్ట ప్రభుత్వం కూడా 1998లో ఇదే చట్టాన్ని తీసుకువచ్చింది.

ఈ చట్టంలోని వివిధ అంశాలను అమలు చేయడానికి వివిధ రంగాలతో ఒక సంయుక్త కార్యాచరణ పద్ధతి రూపొందించి అన్ని ప్రభుత్వాలు ఇందులో భాగస్వాములు అయ్యేటట్టు చేయడం జరిగింది.కేంద్ర మంత్రిత్వశాఖలు, రాష్ట, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర, రాష్ట ప్రభుత్వాల నియంత్రణలోని సంస్థలు, స్థానిక ప్రభుత్వాలు మరియి సంబంధిత అధికారులను ఈ చట్టం అమలు చేయడంలో భాగస్వాములయ్యారు.

అంగ వికలత్వంతో ఉన్న ప్రజలకు సమానత్వం కూడిన భాగస్వామ్యం కల్పించాలని ఆసియా ఖండం ఫసిఫిక్ ప్రాంతీయ సదస్సు చేసిన తీర్మానం పై (declaration) భారతదేశం సంతకం చేసింది. అదే విధంగా అడ్డంకులు లేని, హక్కుల పరిరక్షణ, భాగస్వామ్యం చేయడం అనే అంశాలపై బివాకో మిలినియం ఫ్రేమ్ వర్క్ తీర్మానంలో కూడా భారతదేశం సంతకాలు చేసింది.

అంగ వికలురకు రక్షణ, అభివృద్ధి , హక్కులు మరియు గౌరవ జీవనం కల్పించడంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సభలో కూడా భారత దేశం పాల్గొని సంతకం చేసింది. దీనికోసం ఓ ప్రత్యేక వెబ్ సైట్ విండోను 30 మార్చి 2007న ప్రారంభించారు. భారతదేశం ఐక్యరాజ్య సమితి 1 అక్టోబరు 2008 న చేసిన సమావేశ తీర్మానాలను బలపరిచింది.